


నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ





మంగళవారం | 6 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 10


ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో
పరిశ్రమలకు అవసరమైన

# నూతన కోర్సులను ప్రవేశపెడతాం

విద్యార్థులకు అవసరమైన నైపుణ్యం ఆంగ్ల భాష పరిజ్ఞానం అందించేలా చర్యలు తీసుకుంటాం

విద్యార్థులకు త్వరగా ఉపాధి లభించేలా నైపుణ్యం పెంచుకోవాలి

317 జీవో త్వరలో ప్రభుత్వం పరిష్కరిస్తుంది

పాలిటెక్నిక్ కళాశాల వసతిగృహం ప్రారంభోత్సవంలో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కాటారం, ఫిబ్రవరి 05, మేజర్ సూర్య న్యూస్: ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో పరిశ్రమలకు అవసరమైన నూతన కోర్సులను ప్రవేశపెడతామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం కాటారం మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాలలో బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి చేసే దిశగా పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని మిగతా 2లో..



# మేడారానికి టీఎస్ఆర్టీసీ సమాయత్తం

ములుగు, సూర్యప్రతినిధి/ తాడ్వాయి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను సోమవారం టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క పరిశీలించారు. తాడ్వాయిలోని టికెట్ ఇష్యుయింగ్ కౌంటర్లు, కామారంలో మూడు బస్సుల పార్కింగ్ పాయింట్లు, మేడారంలో 55 ఎకరాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్, బేస్ క్యాంప్, 48 క్యూ రెయిలింగ్స్ ను వారు పరిశీలించారు. అనంతరం మిగతా 2లో..

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

మేడారం జాతరకు 6 వేల ప్రత్యేక బస్సులు

31 లక్షల మంది భక్తులు మేడారం తరలివస్తారని అంచనా

ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ల మొదటి దశ తనిఖీ

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

2 లో



# సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఆర్టీసీ ఎండి సజ్జనార్



ములుగు, సూర్యప్రతినిధి/ తాడువాయి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను సోమవారం పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కతోపాటు రవాణా శాఖ, బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్లు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం ఉదయం ఆర్టీసీ పనుల పర్యవేక్షణలో భాగంగా సీతక్కతో కలిసి మేడారం చేరుకున్న పొన్నం ప్రభాకర్ కు ఆర్టీసీ మిగతా 8లో..



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ల మొదటి దశ తనిఖీ

హనుమకొండ, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల మొదటి దశ తనిఖీ నిర్వహణను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం వరంగల్ ఎనుమా ముల వ్యవ సాయ మార్కెట్ యార్డులో ఈవీఎంల గోదాముల వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో జరుగుతున్న ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా హ నుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరం గల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 5వ తేది నుండి 12 వ తేది వరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ నిర్వహణను ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం సమక్షంలో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మొదటి దశ తనిఖీ నిర్వహణ ప్రక్రియ ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా నిర్వహిసు న్నట్లు తెలిపారు. మొదటి దశ తనిఖీ ప్రక్రియలో ఈవీఎంలకు సంబం దించిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ యంత్రాల పని తీరును పరిశీలించడం జరుగుతుంద న్నారు. ఈవీఎంల మొదటి దశ తనిఖీ నిర్వహణ ప్రక్రియను వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈవీఎం ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తరువాత మాక్ పోలింగ్ నిర్వహిస్తామని , అప్పుడు కంట్రోల్ యూనిట్లో వచ్చిన ఓటు వివరాలు వివి పాట్ స్లిప్పుల వివరాలను చెక్ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, హనుమకొండ ఆర్డిఓ రమేష్, తహశీ ల్దార్లు నాగరాజు, బావ్సింగ్ , జ్యోతి, వరలక్ష్మి దేవి, జగన్మో హన్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ సత్యనారా యణ , ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారానికి టీఎస్ఆర్టీసీ సమాయత్తం

మొదటి పేజీ తరువాయి..

మేడారంలోని హరిత హోటల్ లో టీఎస్ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సమ్మక్క, సారక్కలకు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారంతా నిలువెత్తు బంగారాన్ని సమ్పరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతరకు మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఆ మేరకు చర్యలు తీసుకోవాలని వారు నిర్దేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 14.50 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ నెల 16న మేడారం లో టీఎస్ఆర్టీసీ బేస్ క్యాప్ ను ప్రారంభిస్తామని తెలిపారు. మేడారం జాతరలో దాదాపు 14వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని, వారికి వసతి, భోజనం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ. మేడారం జాతరను టీఎస్ఆర్టీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ జాతరకు 30 లక్షల మంది భక్తులు వస్తారని టీఎస్ఆర్టీసీ అంచనా వేస్తోందని, రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను గుర్తించామని



చెప్పారు. ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, అదనపు కలెక్టర్ శ్రీజ, టిఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, రఘునాథ రావు, సీటీఎం జీవన ప్రసాద్, సీపీఎం ఉషాదేవి, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, రంగారెడ్డి ఆర్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.





## ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో పరిశ్రమలకు అవసరమైన

# నూతన కోర్సులను ప్రవేశపెడతాం



మొదటి పేజీ తరువాయి..

పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి కోర్సు ముగిసిన వెంటనే ఉపాధి లభించే విధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గతంలో వైయస్సార్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంత విద్యార్థులకు సైతం మంచి విద్య అవకాశాలు అందించాలని కాటారం మండలంలో ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, పది సంవత్సరాల తర్వాత మరో మారు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. 3 కోట్లతో నూతనంగా నిర్మించిన ఎస్సీ బాలుర వసతి గృహం లో కోంత భాగం ప్రత్యేకంగా బాలికలకు కేటాయించాలని త్వరలో బాలికలకు సైతం ప్రత్యేకంగా వసతి గృహం నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. బాలికలకు సైతం అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. ప్రస్తుత మార్కెట్లో మనకు మంచి ఉద్యోగం లభించాలంటే నైపుణ్యంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఆంగ్ల పరిజ్ఞానం చాలా అవసరమని వీటిపై సైతం విద్యార్థులకు శిక్షణ అందించే విధంగా పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కాటారం ఐటిఐ కళాశాలను అభివృద్ధి చేసేందుకు క్యాబినెట్ 4 కోట్లు నిధులు మంజూరు చేసిందని, పాలిటెక్నిక్ కళాశాల సైతం అభివృద్ధి చేసే దిశగా త్వరలో నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. కళాశాలలో ని లెక్చరర్లకు 317 జీ . ఓ. సమస్యలు ఉన్నాయని వాటిని సైతం ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని, విద్యార్థులు అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి



ఆకాంక్షించారు. మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 16 లక్షల రూపాయల ఎన్.హెచ్.ఎం. నిధుల తో నిర్మించిన బర్త్ వేటింగ్ రూమ్ ను, 20 లక్షల రూపాయల సి.ఎస్.అర్ నిధులతో నిర్మించిన మెడికల్ ఆఫీసర్ క్వార్టర్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎం.పింపి. సమ్మయ్య, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మండల వైద్యాధికారి మౌనిక, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ ఉపేంద్రయ్య, తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# మొగుళ్ళపల్లిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## కాంగ్రెస్‌లోకి సర్పంచులు

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: త్వరలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో మొగుళ్ళపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ నేతృత్వంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లడంతో ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు ద్వితీయ శ్రేణి నాయకులు క్యూ కడుతున్నారన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు.

# రేషన్ డీలర్ల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతాం

## నూతన అధ్యక్షులు నారగోని ఎల్ల స్వామి, ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య





మొగుళ్ళ పల్లి 'ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ రేషన్ డీలర్ల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని నూతన కమిటీ పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల అసోసి యేషన్ అధ్యక్షులు భత్తుల రమే ష్ బాబు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దుర్గం సమ్మయ్య ఆధ్వర్యంలో డీలర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నారగోని ఎల్లస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా నిమ్మల భద్రయ్య, ఉపాధ్యక్షునిగా దుర్గం స మ్మయ్య, పెద్దమల్ల సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల డీలర్లు సమావేశమై ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డీలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ జిల్లాలోని రేషన్ డీలర్ల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని, ఎవరికి ఎలాంటి హాని కలగకుండా ముందుండి సమస్యలను పరిష్కరిస్తానని, డీలర్ల భాగం కోసం ఎలాంటి త్యాగనికైనా సిద్ధపడి, అందరికీ న్యాయం జరిగేలా కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. తన మీద నమ్మకం ఉంచి తనను తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డీలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీలర్లు అందరూ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో రోజూ 20 మంది కూలీలు తగ్గకుండా చూడాలి ఎంపిడిఓ




మహా ముత్తారం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ప్రతి గ్రామంలో 20 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు.సోమవారం పంచాయతీ రాజ్ కమీషనర్ జిల్లా కలెక్టర్లతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్ లో ప్రతి గ్రామంలో రోజూ 20 మందికి తగ్గకుండా కూలీల రాకుంటే సంబంధిత యంపిడిఓ, యంపిఓ, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్ అసిస్టెంట్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలో 20 మంది కన్న తక్కువ కూలీలు వచ్చిన పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్ అసిస్టెంట్లతో సమీక్ష జరిపి ప్రతి గ్రామంలో ఉదయం కూలీలతో మాట్లాడి ప్రతిరోజు 20 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్ అసిస్టెంట్లు పాలగొన్నారు.



# వరి పంటలను పరిశీలించిన ఏవో సతీష్

మహా ముత్తారం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి కే సతీష్ వివిధ గ్రామాల్లో పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరిపోలలకు అగ్గి తెగులు సోకిందని రైతులకు తెలిపారు. ఈ తెగులు సోకినప్పుడు మొదట గుండ్రని మచ్చలుగ ఏర్పడి తర్వాత నూలు కండే మచ్చలుగా ఏర్పడి ఆకులు మొత్తము కాలిపోయినట్లు కనిపిస్తాయని రైతులకు తెలిపారు. అగ్గి తెగులు తగ్గుముఖం పట్టే వరకు యూరియా నిలిపివేయాలని పొలములో మరియు గట్ల మీదఉన్న కలుపు మొక్కలను తొలగించాలని రైతులకు వివరించారు నివారణ కోసం ట్రై క్లోజోల్. మాండోజట్ రెండు పాయింట్ ఐదు లీటర్లు లేదా ట్రై సైక్లోజోల్ 75% జీరో పాయింట్ టు సిక్స్ లీటర్ గ్రాములు ఐసో ప్రోతోలియన్. 30% వాటర్లోఏదో ఒక మందును వారానికి రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని పొట్ట దశలో ఎకరానికి 25 కేజీల ఫొటాస్ ఎరువును కచ్చితంగా వాడాలని రైతులకు ఏవో కే సతీష్ ,సూచించారు.

# ఎస్ఐ మాధవ్ గౌడ్‌కు బండి సుదర్శన్ గౌడ్ ఆత్మీయ సన్మానం



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: మొగుళ్ళపల్లి ఎస్ఐగా ఇటీవలే బాధ్యతలను స్వీకరించిన తీగల మాధవ్ గౌడ్ ను చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ సోమవారం పోలీస్ స్టేషన్ లోని తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి..స్వీట్లు తినిపించి..ఆత్మీయంగా శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సుదర్శన్ గౌడ్ మాట్లాడారు. ఎస్ఐగా బాధ్యతలను స్వీకరించిన వెనువెంటనే మండలంలోని ప్రజలతో మమేకమై.. అన్ని వర్గాల వారితో సత్సంబంధాలను ఏర్పరచుకొని క్రైమ్ రేట్ పెరగకుండా మండలంలో తగు జాగ్రత్తలను చేపడుతున్న ఎస్ఐ మాధవ్ గౌడ్ ఫ్రెండ్లీ పోలీస్ ను అమలు చేస్తూ పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటున్నారని కొనియాడారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని వరంగల్ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పరామర్శించారు. చెన్నారావుపేట నెంబర్ వన్ కాలనీకి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు సోదరుడు సాధు చిరంజీవి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న మండల నాయకులతో కలిసి వచ్చి చిరంజీవి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మూతిరి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట జడ్పీ టిసి బానోతు పత్తి నాయక్, జడ్పీ కో అప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాజీ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ జడ్ పి టి సి జున్నుతుల రాంరెడ్డి, గొడిశాల సురేందర్, గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట సాంబయ్య, నాయకులు కడగండ్ల యాకయ్య, పత్రి కుమార స్వామి, అశోద నర్సింగం, ప్రకాష్, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు బారేపాక నవీన్, జంగిలి పాణి,మందుల సాగర్, సింగిరెడ్డి అనిల్, జంగిలి సతీష్, జంగిలి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాల మంజూరు

# చేయాలని మంత్రికి విజ్ఞప్తి

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబాల కార్తీక్



ఎల్కతుర్తి (మేజర్ న్యూస్ సూర్య) ఫిబ్రవరి 5.: హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి నాయకులు అంబాల కార్తీక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదం తెలిపిన 65 ఐ టి ఐ ప్రభుత్వ కళాశాల లో హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలానికి ఐ టీ ఐ మంజూరు చేయాలని అన్నారు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని మండల కేంద్రంలో ప్రభుత్వ ఐ టి ఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మూడు జిల్లాలకు అనుకూలంగా ఉన్న మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వ కళాశాలతోనే మండలం అభివృద్ధి చెందుతుందని ప్రవేట్ విద్య వ్యాపార సంస్థలు మండలానికి రావడానికి ఆసక్తి చూపుతాయని శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఎల్కతుర్తి మండల కేంద్ర ముఖచిత్రం మారుస్తా అని తెలిపిన హామీ లను గుర్తు చేస్తూ అభివృద్ధి చేస్తే స్వాగతిస్తామని ఆర్టీసీ బస్టాండ్ కు ఇరువైపులా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.

## కాంగ్రెస్ నూతన అధ్యక్షునికి ఘనంగా సన్మానం



రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య) ఫిబ్రవరి 5: మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఈదులకంటి రవీందర్ రెడ్డిని కొత్తూరు గ్రామ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్రా బాబు, ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కుమారస్వామి, కందికట్ల సారయ్య, కందికట్ల కిష్టయ్య, సీనపల్లి రమేష్, నరేందర్, హరిబాబు, భానుచందర్తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్... కుక్కలు...!



**గ్రామాల్లో గుంపులు గుంపులుగా స్వైర విహారం**

**బెంబేలెత్తుతున్న ప్రజలు**

**రోజురోజుకు పెరుగుతున్న కేసులు**

**కుక్కలను నియంత్రించాలంటూ గ్రామస్తుల వేడుకోలు**

**స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించరూ...!**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో వీధి కుక్కలు హడలెత్తిస్తున్నాయి. అంతేకాక గుంపులు గుంపులుగా తిరుగుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. వాహనదారులు, పాదాచారులు, విద్యార్థుల పై నిత్యం దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. గ్రామాల్లో కుక్కల బెడద నుంచి రక్షించాలంటూ పలుమార్లు గ్రామపంచాయతీ పాలకులు, సంబంధిత అధికారులకు విన్నవించి ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే కుక్కల దాడిలో మనుషులే కాక మూగ జీవాలు కూడా బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెన్నారావుపేట, ఉప్పరపల్లి, జల్లి, అక్కల్ చెడ, లింగగిరి, పాపయ్య పేట, భోజేర్వు, ఖాదర్ పేట, అమీనాబాద్, ఎల్లయ్యగూడెం, కోనాపురం, లింగాపురం, తిమరాయిని పహాడ్, పత్తి నాయక్ తండ, సూర్యాపేట తండా, బాపునగర్, జోజిపేట నారాయణ తండా తదితర గ్రామాలలో కుక్కల బెడద అధికంగా ఉంది. గ్రామాల్లో, తండాలలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. రాత్రి వేళల్లో వాహనదారుల వెంటపడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కుక్కల బెడదతో గ్రామాల్లోని ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, చిన్నారులు బయటికి రావాలంటేనే జంకుతున్నారు. అంతేకాక బయటికి వెళ్లాలంటే చేతిలో కర్ర లేనిదే వెళ్లలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాలలో చాలా మంది పై వీధి కుక్కలు దాడులు చేసి గాయపరిచాయి. అంతేకాక కుక్క కాటుకు గురైన బాధితుల కేసులు కూడా రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ గ్రామాల నుండి కుక్కకాటు బాధితులు వచ్చి చికిత్స తీసుకుంటున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో నూతనంగా నియామకమైన స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్లో కుక్కల బెడద పై ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి కుక్కలను గ్రామాల్లో లేకుండా నియంత్రించాలని గ్రామాల్లోని ప్రజలు, విద్యార్థులు, పలువురు వేడుకుంటున్నారు.

---

## సర్పంచుల కాలం ముగిసినది

## స్పెషల్ ఆఫీసర్‌గా ప్రియాంక



ధర్మసాగర్ ఫిబ్రవరి 5 (సూర్య న్యూస్): ధర్మసాగర్ మండలం కేంద్రం లోని ధర్మపురం గ్రామానికి సర్పంచ్ కాలం ముగిసినందున స్పెషల్ ఆఫీసర్ గా వెటర్నటీ డాక్టర్ ప్రియాంక స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏను ముల రేవంత్ రెడ్డి ఆదే శాల మేరకు స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సిం గపురం ఇందిరా ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలంలోని ధర్మపురం గ్రామానికి సర్పంచ్ పదవి కాలం ముగిసినందున ధర్మపురం గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ వెటర్నటీ డాక్టర్ ప్రియాంక ని నియమిం చగా వారికి శాలువాతో సత్కారం చేసిన ధర్మపురం కాంగ్రెస్ పార్టీ ధర్మసాగర్ మండల్ ప్రధాన కార్యదర్శి గొట్టం శ్రీనివాస్ ధర్మసాగర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బైరపాక దివాకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుక్కల వెంకటస్వామి గొట్టం రవయ్య, బరిగేల ప్రసాద్ బొమ్మినేని సురేందర్ రెడ్డి వెంకట్ సమ్మయ్య ఆదం రమేష్ ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్స్ గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి



రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య) ఫిబ్రవరి 5: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఐ రెడ్డి ఎల్లారెడ్డి తల్లి అనంతమ్మ గత వారం క్రితం మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి, కుటుంబానికి అండగా ఉంటానని అభయం ఇచ్చిన పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి.వారి వెంట ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, భీమారెడ్డి ,యాదగిరి, ఉల్లెంగుల నరసయ్య, గబ్బెట బాబు, తుమ్మ భూపాల్ రెడ్డి,గౌస్,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాజకీయ నిర్ణయం ప్రకటిస్తా



**తాము త్యాగాలు చేస్తే..ఓటమికి కారణం అనడం బాధించింది**

**ప్రణయన్న వారసుడిగా మీ ముందుకు వస్తా**

**అండగా ఉండి ఆశీర్వదించండి**

**ప్రణయన్న ఆత్మీయుల సమ్మేళనంలో**

**కార్పొరేటర్ దాస్యం అభినవ భాస్కర్**



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్: అందరి సూచన మేరకు త్వరలో తన రాజకీయ కార్యచరణను ప్రకటిస్తానని 60వ డివిజన్ కార్పొరేటర్, మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు అభినవ్ భాస్కర్ వెల్లడించారు. సోమవారం రెడ్డి కాలనీలోని శారద గార్డెన్ లో ఏర్పాటు చేసిన ప్రణయ్ భాస్కర్ ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ హనుమకొండ ప్రజలతో తన తండ్రి మాజీ మంత్రి దాస్యం ప్రణయ్ భాస్కర్ కు విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు. ప్రణయ్ భాస్కర్ నియోజకవర్గ ప్రజలందరినీ తన కుటుంబ సభ్యులుగానే భావించి వారి కష్టసుఖాల్లో తోడు ఉంటూ ఎంతో మందికి విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పించి వారి గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని అన్నారు. తన ఊహ తెలియని వయసులోనే తన తండ్రి తనకు దూరమైన ప్రజలు చెప్పే మాటల్లోనే తన తండ్రి వ్యక్తిత్వాన్ని ఊహించుకుంటున్నానని అన్నారు. ఇంతమంది తన తండ్రితో కలిసి నడిసిన ఆప్తులందరినీ ఒకే వేదికపై కలుసుకోవడం ఊహించలేని సంతోషంగా ఉంది ఆయన మరణాంతరం ఒక కుటుంబ దిక్కును కోల్పోయినట్లు మీరందరు భావించారన్నారు. ప్రణయ్ భాస్కర్ మరణానంతరం తన తల్లిని పోటీ చేయమని పార్టీ ఆదేశిస్తే బాబాయ్ కి అవకాశం కల్పించాలని కోరి తన తల్లి త్యాగం చేస్తే నేడు అదే కుటుంబం కోసం తను పోటీ చేయకుండా త్యాగం చేశాను కానీ బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ఎదురుగాలి ఏర్పడి ఓడిపోతే ఆ ఓటమికి తనే కారణం అనడం తనను కుంగ తీసింది అన్నారు. ఎవరు ఆపాలనుకున్న ప్రణయన్న ఏకైక వారసుడిగా మీ ముందు నిలబడుతా అన్నారు. ప్రణయ్ భాస్కర్ అభిమానులు మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై, హనుమకొండ గడ్డపై ప్రణయన్న విగ్రహం తోపాటు జె.ఎన్ స్టేడియానికి ప్రణయ్ భాస్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రణయ్ అన్నతో తమకున్న అనుబంధాన్ని నెమరవేసుకున్నారు తన అకాల మరణం తమ కుటుంబాల్లో చీకటిని నింపిందన్నారు. తమ ప్రాణాలను పోలీసుల ఎన్కౌంటర్ల నుండి కాపాడిన దేవుడు ప్రణయన్న అని కొనియాడారు . కులం,మతం,భాషా బేధాలు లేకుండా ప్రజలతో తన కుటుంబంలా మెదిలిన వ్యక్తి ప్రణయ్ భాస్కర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి దివిటీ చుక్క, దేశ రాజకీయాల్లో ప్రధాని కొడుకును ఒడగొట్టిన సంచలనం ప్రణయన్న అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణయన్న ఆత్మీయులు రాష్ట్ర మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, మాజీ కార్పొరేటర్ డిన్న, విరమల్ల భిక్షపతి,రావుల సుదర్శన్, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రణయన్న మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపేట 2 ఇసుక క్వారీలో భారీ అక్రమాలు

**స్థానిక అధికారుల అరకొర చూపు**

**రెచ్చిపోతున్న ఇసుక కాంట్రాక్టర్**

**స్థానిక అధికారులకు ముడుపులు ఇచ్చామంటూ బహిరంగంగానే చర్చ**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**




వాజేడు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని అయ్యవారిపేట పంచాయతీ పరిధిలోని అయ్యవారిపేట 2 ఇసుక క్వారీలో రేసింగ్ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లోతుకు మించి ఎక్కువ లోతులో ఇసుక తోడి బయట ప్రదేశానికి తరలించి గుట్టలు గుట్టలుగా పేర్చి అక్కడినుంచి లారీలో తరలిస్తున్నారు అంతేకాకుండా ప్రతి లారీ రెండు నుంచి మూడు బకెట్లు అధికంగా వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు .దీని వైపు అధికారులు కనుచూపులో కూడా చూడకపోవడంతో వారు చేసిందే చేత ఆడిందే ఆట వలె ఇస్కాసురుల రాజ్యం కొనసాగుతుంది . మైనింగ్ అధికారులకు అధికారికి





సమాచారం ఇచ్చిన ఆ క్వారీ వైపే చూడకపోవడం అంతేకాకుండా బహిరంగంగానే రేసింగ్ కాంట్రాక్టర్లు అందరికి ముట్టినవి అని చెప్పడం విశేషం. ఎక్కువ లోతు ఇసుక తీయడంతో పంట పొలాలకు బోరు బావుల నుండి వచ్చే నేరు రాకుండా పోతుందనే ఆందోళనలో ఆ చుట్టుపక్కల రైతులు ఉన్నారు .ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వచ్చిన పేపర్ కథనానికి స్థానిక తాసిల్దార్ ఇసుక ర్యాంపుకు సంబంధించిన కాంటాను తనిఖీ చేసి ఇసుక క్వారీ వద్దకు వెళ్ళకపోవడం విమర్శలకు దారిశిస్తుంది . వెళ్లవలసింది . అయితే ఆ సదరు అధికారి తహసిల్దార్ మాత్రం ఇసుక క్వారీలో లోతు ఎక్కువ తోడిన విషయం తెలిసినప్పటికీ లోపలికి వెళ్లకుండా బయట మాత్రమే తనిఖీ చేసినట్లు చేసి పబ్బం గడుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నార

## టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక

# మహాసభలను జయప్రదం చేయండి




బయ్యారం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య): ఖమ్మం పట్టణంలోని నయా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రెండో రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య పిలుపునిచ్చారు. అలాగే ఈ రోజు బయ్యారం, ఉప్పలపాడు, వెంకట్రాంపురం స్కూల్ కాంప్లెక్స్ ల పరిధిలోని వివిధ పాఠశాలలను సందర్శించి వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య మాట్లాడుతూ ' కేంద్రంలో,రాష్ట్రంలో పాలకులు విద్యా రంగాన్ని నామమాత్రపు నిధులు కేటాయిస్తూ నిర్లక్ష్యం చేశారని, విద్యలో ప్రైవేటీకరణ కాషాయీకరణ వేగవంతం చేశారని దేశాన్ని తిరోగమనం లోకి తీసుకెళ్తున్నారని, అందుకు భిన్నంగా శాస్త్రీయ విద్యా విధానం, ఉమ్మడి విద్య తద్వారా అంతరాలు లేని అందరికీ సమాన విద్య అందించేందుకు కృషి చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతరాలను పెంచే నూతన జాతీయ విద్యా విధానం, ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని, పదోన్నతులు, బదిలీలు, నూతన నియామక

**ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలి**

**విద్యా రంగాన్ని నామమాత్రపు నిధులు కేటాయిస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు**

**పదోన్నతులు, బదిలీలు, నూతన నియామక ప్రక్రియ ప్రారంభించాలి**

**పాఠశాలలో మౌలిక వసతులు, విద్య బలోపేతానికి చర్యలు తీసుకోవాలి**

ప్రక్రియ ప్రారంభించాలని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి, విద్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఈ నేపథ్యంలోనే విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేసే రాష్ట్ర మహాసభలను తమ హాజరు ద్వారా విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను, మేధావులను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ బయ్యారం మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు షేక్ మీరా, ఆర్ ప్రవీణ్, మండల శాఖ నాయకులు కె హనుమంతు,బి లక్ష్మయ్య , ఆర్ వెంకటేశ్వర్లు, గాడిపెల్లి శ్రీను, బయ్యారం వీరన్న, సరోజ,కవిత, విమల,వసంత ,పద్మ, రామనాధం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

**వేలేరు గ్రామ శాఖ అధ్యక్షునిగ కారం శ్రీనివాస్ రెడ్డి**



వేలేరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్: కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని సింగపురం ఇందిర ఆదేశాల మేరకు వేలేరు గ్రామ శాఖ నూతన కమిటీని సోమవారం అంబేద్కర్ సెంటర్ సమీపంలో మండల అద్యక్షుడు కత్తి సంపత్ ఆద్వర్యంలో వేలేరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అద్యక్షునిగా కారం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు గుండు రమేష్ c పదానకార్యదర్శి కొయ్యడ శంకర్ సహాయకార్యదర్శి సూcతపు దుర్గరాజు కోశాదికారి మునిగడప రమేష్ సలహాదారులు మహ్మద్ ఖాసీం ఎన్నుకోవడం జరిగింది.యూత్ కాంcగెస్ అద్యక్షులుగా ఇట్టబోయిన భరత్ కుమార్ బీసీ సెల్ అద్యక్షులు గుండు సాంబరాజు కిసాన్ సెల్ అద్యక్షులు గుండు శంకరయ్య యస్ సి సెల్ అద్యక్షులు అందెరాజు మైనార్టీ సెల్ యూత్ అద్యక్షులు ఖిఓ పాష ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో సద్దాం ఉస్సేన్ మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నికైన వారికీ హృదయ పూర్వ నమస్కారాలు తెలియ జేస్తూ కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కష్టపడుతూ ముందుకు సాగుతూ నడవడం జరిగింది.ప్రజా పాలనా లో జరిగిన 6 గ్యారంటీలను ముందుకు తీసుకుపోయే విధంగా మీ పైన ఉంటుంది నా భూతో నా భవిష్యత్ అనే విధంగా అందరిని కలుపుకొని కార్యక్రమలన్ని విజయవంతం చేసే విధంగా అడుగులు వేయాలని మీ అందరిని కాంగ్రెస్ పార్టీ పక్షాన మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ పార్టీకి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు గట్టమ్మ దేవతను దర్శించుకున్న వరంగల్ సిపి



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) : వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం కుటుంబ సభ్యులతో కల్సి గట్టమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ వరంగల్ పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య) ఫిబ్రవరి 5: మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందిన ఐత కొము రమ్మ కుటుంబానికి అండగా నేనున్నానంటూ, పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కుందూరు రామచంద్రారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. విద్యా ఇతర అవసరాల కోసం ఆర్థిక సాయం చేసిన కుందూరు రామచంద్రారెడ్డి కి అంబేద్కర్ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాన రోడ్డు పక్కనే ప్రమాదకరంగా బావి

### ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతున్న పట్టించుకోని అధికారులు

### చాలా ప్రమాదకరంగా కురవి-ఖమ్మం ప్రధాన రహదారి ప్రక్కన బావి, రాజోలు-గాజతండా రహదారి ప్రక్కన బావి

సీరోల్ ఫిబ్రవరి 5: మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ప్రధాన రహదారుల వెంట ఉన్న వ్యవసాయ బావులను పూడ్చివేసి రైతులకు తక్షణమే ఉపాధి హామీ పథకం క్రింద మరో చోట బావులు త్రవ్వించి ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ అనుమతులు ఇవ్వాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.జిల్లాలో అన్ని రద్దీగల ప్రధాన రోడ్ల వెంట వందల సంఖ్యలో వ్యవసాయ బావులు ఉండటం వల్ల వాహన చోదకులు ప్రమాదాలు ఎదుర్కొంటున్నారని గతం పది సంవత్సరాల నుండి ఎన్నో ప్రమాధాలలో ప్రాణ నష్టాలు జరిగిన ఎవరు పట్టించుకోవడం లేదని ఇందు కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేయనున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు డి. వై. గిరి తెలిపారు.కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రధాన రహదారిపై వ్యవసాయ బావి ప్రమాదకరంగా మారిందని ప్రమాదాలు జరుగుతున్న స్థానిక అధికారులు, సంబందింత అధికారులు స్పందించక పోవడం దారుణంగా ఉందని అయన అన్నారు.మహబూబాబాద్ నుండి ఖమ్మం పోయే నేషనల్ హైవే 365ఏ రోడ్డు పక్కన ఈ వ్యవసాయ బావి అనేక మంది ప్రాణాలను బలిగొందని, మహబూబాబాద్ జిల్లాలో ఇటువంటి రోడ్ల వెంట వ్యవసాయ బావులు చాలా ఉన్నాయని వాటిని పంచాయతీ అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్ నివేదిక తెప్పించుకొని తక్షణమే చర్యలు తీసుకువాలని గతంలో ఈ విషయమై తను జిల్లా కలెక్టర్, సంభందింత అధికారులకు చెప్పిన పట్టించుకోలేదన్నారు. జిల్లాలో ప్రధాన రోడ్ల వెంట



100 మీటర్ల లోపు ఉన్న వ్యవసాయ బావులను పూడ్చివేసి నష్టపోతున్న రైతులకు ఉపాధి హామీ పథకం క్రింద వ్యవసాయ బావులు త్రవ్వించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగి, ప్రాణ, పశు, వస్తు నష్టం జరిగినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని, ఇవే రహదార్ల వెంట రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రయాణిస్తున్న పట్టించుకోవడం లేదని ఈ సమస్య పరిష్కారలని కోరుతున్నారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### ఆర్డీవో సత్యపాల్ రెడ్డి



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 24 దరఖాస్తులు రాగా, అందులో (09) రెవెన్యూ, (15) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ , జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాములు, ఏఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి పాటుపడాలి

### ఏటూరునాగారంలో బస్టాండ్ వద్ద దళిత బంధు లబ్ధిదారుల నిరసన దీక్షలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కొగిల మహేష్

ఏటూరునాగారం,ఫిబ్రవరి 05,( మేజర్ న్యూస్ సూర్య ): రెండవ విడత దళిత బంధు పథకం ద్వారా, ఎన్నికైన ములుగు జిల్లా లోని 1100 మంది లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలనే, ఉద్దేశంతో సోమవారం, మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర నిరసన దీక్ష కార్యక్రమంలో, మండల దళిత బంధు లబ్ధిదారులతో,నిరసన దీక్షలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్ .జిల్లా కార్యదర్శి మడికొండ రమేష్, జిల్లా గౌరవ సలహాదారులు చిట్టిమల్ల సమ్మయ్య, గోవిందరావుపేట మండల అధ్యక్షులు దర్శనాల సంజీవ, జిల్లా గౌరవ సలహాదారులు చుక్క గట్టయ్య పాల్గొని నిరసన చేపట్టారు. ఈ దళిత బంధు లబ్ధిదారుల దీక్షకు మద్దతు, తెలిపిన





ప్రతి రాజకీయ పార్టీకి, ప్రజాసంఘాల నాయకులకు దళిత సంఘాల, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సందర్భంగా కోకిల మహేష్ మాట్లాడుతూ,ఈనెల 8వ తేదీ నుండి జరగబోయే, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం, దళిత బంధు పథకం మీద స్పష్టమైన ప్రకటన చేసి, పెండింగ్లో ఉన్నటువంటి దళిత బంధు, నిధులను విడుదల చేయడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా, అంబేద్కర్ అభయ హస్తం పథకం 12 లక్షల, పథకానికి నిధులను కూడా, ప్రజలకు పేద దళితులకు వేసి న్యాయం చేయాలని కోగిల మహేష్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని, ఇదే విధంగా వచ్చే పార్లమెంటు, ఎన్నికల్లో దళితులకు అన్యాయం చేసే ఏ పార్టీ అయినా, దళితుల బలం ఏమిటో చూపిస్తానని వారు అన్నారు. రాజకీయ పార్టీలు దళితుల, సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాల్సిన, అవసరం ఉంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా, దళిత బందు లబ్ధిదారులకి మిగతా, పెండిగ్ నిధులను, మంజూరు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి లక్ష 30000 వేల, దళిత బంధు లబ్దిదారులకు వెంటనే నిధులను మంజూరు చేసి వారి ఖాతాల్లో జమ చేసే, విధంగా ఆయా జిల్లాల యంత్రంగానికి స్పష్టమైన, ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు ఎలాంటి సమస్యలు వచ్చినా మేమందరం, తోడుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరునాగారం మండల కమిటీ మాదరి రాంబాబు జిల్లా నాయకులు కుమ్మరి చంద్రబాబు , కాళ్ళ రామకృష్ణ దీపాక శ్రీరామ్, కవిరి చిన్ని కృష్ణ,దుర్గయ్య, రాజేష్,వావిలాల రాంబాబు,కొండగొర్ల తిరుపతి కొండగొర్ల రాజేష్ బోడ శంకర్ కర్రి శ్యాం బాబు, మందపల్లి చంద్రం, మాచర్ల శ్రీనివాస్ పూతల విజయ్, బోడ సారయ్య తో పాటు 50 మంది ,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీ పనులను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

### వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం

### మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కు స్వాగతం పలికిన కలెక్టర్



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను నాలుగు జిల్లాల మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం పరిశీలించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్ కు జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. అనంతరం వారితో కళాశాల అంశంపై చర్చించి ప్రేమ్ నగర్ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం అవుతాయని విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులను వసతి గృహాలను వాటి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాకు వచ్చిన వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ బృందం జిల్లా విద్యార్థుల వసతి కోసం బిసి హాస్టల్ ను, సామాజిక ఆరోగ్య ఆసుపత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మెడికల్ కళాశాల డీన్ విమల థామస్, కెఎంసి వరంగల్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ, ములుగు సామాజిక ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వర పరిష్కారం చూపాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారం చూపాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారు లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని మీటింగ్ ఛాంబర్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించా రు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్య లకు సంబంధించిన 76 దరఖాస్తులను అదనపు కలెక్టర్ రాధిక గుప్తా , డిఆర్ఓ వైవి గణేష్‌లు స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత శాఖలకు ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పి సిఈఓ వెంకటేశ్వరరావు, డిపిఓ జగదీశ్వర్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కేటీపీపీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలి

### రాష్ట్ర 1535 యూనియన్ నాయకులు ఎంఏ వజీర్

### భూపాలపల్లి ఎమ్మెల్యేకు కార్మికులతో కలసి వినతి

గణపురం ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శివారులోని కేటీపీపీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్ లుగా గుర్తించాలని రాష్ట్ర 1535 యూనియన్ నాయకులు ఎంఏ వజీర్ అన్నారు. సోమవారం 2009 నుంచి కాంట్రాక్ట్ కార్మికుల విధులు నిర్వహిస్తున్న కార్మికులు సమావేశాన్ని నిర్వహించగా రాష్ట్ర నాయకులు వజీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేటీపీపీలో పనిచేస్తున్న ఈపీఎఫ్,గేట్ పాస్ కలిగి గత 2009 నుండి ఇప్పటివరకు పనిచేస్తున్న కార్మికులకు ఆర్టిజన్ లుగా చేయడం లేదని తెలిపారు. వజీర్ ఆధ్వర్యంలో 33 మంది కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే ప్లాంటులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్తానని కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1535 యూనియన్ నాయకులు వేణు, చందా ప్రసాద్, లింగమూర్తి ,రామారావు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఎల్తూరి శ్రీనివాస్



పరకాల, ఫిబ్రవరి 05, సూర్య న్యూస్: బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా పరకాల పట్టణానికి చెందిన ఎల్తూరి శ్రీనివాస్ ను నియమి స్తూ బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పర కాల అసెంబ్లీ నియోజకవర్గ అధ్య క్షులుగా పని చేస్తున్న ఎల్తూరి శ్రీనివాస్ గత కొద్ది సంవత్సరా లుగా స్వేరో ఇంటర్నేషనల్ స్వేరోలో పని చేస్తూ అనేక కార్యక్ర మాలు నిర్వహించారని చెప్పారు. ఈ సందర్భంగా ఎల్తూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పని చేస్తానని తెలి పారు. బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఎల్తూరి శ్రీనివాస్ నియామకం పట్ల బిఎస్పి పరకాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి అంజాద్ పాషా, పరకాల మండల అధ్యక్షులు శనిగరపు వెంకటేష్, దామెర మండల అధ్యక్షులు ముత్యాల నరేందర్ , ఆత్మకూరు మండల కన్వీనర్ ఆర్షం మధుసూదన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# జయ జయహే తెలంగాణ గేయాన్ని అధికార గీతంగా ప్రకటించడం సంతోషం



పాలకుర్తి, పిభ్రవరి05 (మేజర్ న్యూస్ సూర్య ): ఎన్నికల వాగ్దానాలలో 6 గ్యారెంటీలను ఇచ్చి 100రోజులకు ఇంకా సమయం ఉన్నప్పటికీ రెండు పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజల్లోకి తీసుకెళ్లడం సంతోషంగా ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మరొక రెండు పథకాలను క్యాబినెట్ తీర్మానం చేసినందుకు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా,జనగామ నియోజకవర్గానికి రేబర్తి గ్రామానికి చెందిన దళిత బిడ్డ అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గేయాన్ని అధికార గీతంగా ప్రకటించినందుకు,టీఎస్ పేరును టీజీగా మార్చి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### బుద్ధారం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గణపురం ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ సూర్య:గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. సోమవారం మండలంలోని బుద్ధారం గ్రామంలో ఈజీఎస్ నిధులతో రూ. 3 కోట్లతో సిసి రోడ్డు, డి ఎం ఎఫ్ టి 25 లక్షల నిధులతో షాపింగ్ కాంప్లెక్స్, డి ఎం ఎఫ్ టి నిధులతో 85 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ , డీఎం ఎఫ్.టి నిధులతో 9 లక్షల 90 వేల రూపాయలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..





కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పని చేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, డి ఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అరుంధతి, మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోట మియా, ఎంపిటిసి కాలియా సాగర్ ,గ్రామ మాజీ సర్పంచులు గండ్ర ఆగమరావు, మునుకుంట్ల సంగయ్య, మాజీ ఎంపీపీ రామేశ్వరరావు, గణప సముద్రం మత్స్య శాఖ చైర్మన్ మునిగాల రమేష్ మండల నాయకులు చింత రెడ్డి సమ్మిరెడ్డి, తాళ్ల పెల్లి భాస్కరరావు, మాల భద్రయ్య, సుంకరి సుధాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, గౌడ్ఒద్దుల అశోక్ రెడ్డి, ఉడుత రవీందర్, దూడపాక దుర్గయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలి

### ప్రత్యేక అధికారి పంచాయతీరాజ్ యాక్ట్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ : రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి తాగు నీరు అందే విధంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో హనుమకొండ జిల్లాలోని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీ ల అభివృద్ధి పనులపై అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారుల విధులు , బాధ్యతలు, గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయడం , తాగు నీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం, హరిత హారంలో మొక్కల పెంపకం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ఆ గ్రామాల్లోని ప్రతి ఇంటి కి తాగు నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ప్రత్యేక అధికారి 2018 పంచాయతీరాజ్ యాక్ట్ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు వంద శాతంపని దినాలు కల్పించాలన్నారు. గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు గ్రామ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ బాటిళ్ల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. నెల రోజుల వ్యవధిలో కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకం తగ్గడం చాల సంతోషించదగిన విషయమని అన్నారు. అదేవిధంగా జిల్లా ను కూడా ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ రానున్నది ఎండకాలం కనుక ఎక్కడ కూడా తాగు నీటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాగుండే విధంగా చర్య లు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, డిఎల్పిఓ సుదర్శన్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ మ ల్లేశం, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధరబాబు

మహాదేవపూర్, ఫిబ్రవరి 5. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవం తో పాటు పలు ప్రభుత్వ భవన నిర్మాణాలకు కొరకు ఐటి, శాశనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు,సోమవారం నాడు మండల పరిషత్ నూతన కార్యాలయం కోటి ఇరవై లక్షలు తో నిర్మించిన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పై అదనపుభవనం కు సూరారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం భవనానికిఐసి డి ఎస్ కార్యాలయం వద్ద మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు,ఆయన వెంట జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జడ్పీసీఈఓ విజయలక్ష్మి, డీ పి ఓ ఆశా లత,తహసీల్దార్ లక్ష్మి రాజయ్య,ఎంపీపి రాణి భాయి, జడ్పీటీసీ అరుణా. ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఐ సి డి ఎస్, ప్రాజెక్టు అధికారిని రాధికా రెడ్డి,ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులకు నాయకులు పలువురు పాల్గొన్నారు,

## సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఆర్టీసీ ఎండి సజ్జనార్



మొదటి పేజీ తరువాయి..

ఎండీ సజ్జనర్, ఆర్టిసి ఉన్నతాధికారులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఏర్పాట్ల పర్యవేక్షించిన అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులకు వారు చెల్లించుకున్నారు తులాభారం లో తలకు బంగారాన్ని సమర్పించి స్వయంగా మోస్తూ గద్దెల పైన ప్రసాదం గా



బంగారాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనర్ సైతం తులాభారంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ అధికారులు, స్థానిక పూజారులు డోలి సన్నాయి వాయిద్యాలతో సాదర స్వాగతం పలుకుతూ తల్ల గద్దెల వద్దకు తోడుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రుల వెంట జిల్లా ఎస్పీ డాక్టర్ అంబరీష్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్టీసీ ఉన్నతాధికారులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పార్టీలు మారే చరిత్ర నాది కాదు




**రాజకీయంగా నన్ను ఎదుర్కోలేని వారు నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు**

**కేసీఆర్ ప్రభుత్వ హాయంలోనే స్థాఫ్ నర్స్ ఉద్యోగాల పరీక్షలు నిర్వహించాం**

**పట్టభద్రులందరూ గ్రాడ్యేయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలి**

**పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండాను ఎగర వేయడం ఖాయం**

**బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్: పార్టీలు మారే చరిత్ర నాది కాదని రాజకీయంగా నన్ను ఎదుర్కొలేని కొంత మంది నా మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం హంటర్ రోడ్డు లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదని గెలిచిన ఓడిన ప్రజల పక్షాన నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ బలోపేతం కోసం కష్ట పడుతూనే ఉంటానన్నారు. పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలని , శాసన మండలిలో నిరుద్యోగుల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా ఉండాలన్నారు. సమాజాన్ని సమున్నతంగా నిర్మించేది ఉన్నత విద్యావంతులే అని పేర్కొన్నారు. ఓటు హ క్కు అనేది మన ఆయుధం మన తల రాతను మనమే మార్చుకోగలమన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఒక లక్ష అరువై వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడమే కాకుండా ప్రైవేట్ రంగంలో 17 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. పెద్దల సభ కు విద్యార్థి, నిరుద్యోగ , ఉద్యోగుల సమస్యలపై గలమెత్తే సరైన అభ్యర్థిని పంపడంలో బాధ్యత గల గ్రాడ్యుయేట్లుగామన వంతు కృషి చేయాలన్నారు. త్వరలో నిర్వహించబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటు హక్కు కోసం ఈనెల ఫిబ్రవరి 6 లోపు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటు హక్కు నమోదు కోసం ఆన్లైన్, ఆఫ్ లైన్‌లో అప్లై చేసుకునే సదుపాయం ఉందని చెప్పారు.

2020 సంవత్సరం నవంబర్ లోపు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు అర్హులు అన్నారు. 2014లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో కి వచ్చాక 10 ఏళ్లలో 1లక్ష 61 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, గత రెండు నెలలుగా రేవంత్రెడ్డి ప్రభుత్వం వేతనాలు వేస్తుందో లేదో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో స్టాఫ్ నర్స్ ఉద్యోగాల పరీక్షలు నిర్వహించా మని , ఎన్నికల కోడ్ వల్ల నియామక పత్రాలు ఇవ్వడం ఆలస్యం అ యిందని తామే స్థాఫ్ నర్స్ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలను ఇవ్వడం విడ్డూరమ న్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల పై స్పష్టత నిచ్చి వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండాను ఎగుర వేయడం ఖాయమన్నారు.సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### గ్రామాలలో త్రాగు నీటి సమస్య రాకుండా చూసుకోవాలి

### ప్రత్యేక అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండాలి

### ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ఫిబ్రవరి 7వ తారీకు నుంచి 15వ తారీకు వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని రాబోయే వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో గ్రామాల ప్రత్యేక అధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాలలో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగుతుందని అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణ బాధ్యతలు అభినందనీయమని నూతనంగా వచ్చిన ప్రత్యేక అధికారులకు సహకరిస్తూ గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో నియామకమైన ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండాలని నూతన చట్టంపై



అందరికీ అవగాహన కలిగి వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ, ప్రత్యేక అధికారులు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , డిఎం హెచ్ఓ అప్పయ్య, జెడ్పి సీఈవో ప్రసూన రాణి, ఎస్సీ డెవలప్మెంట్ ఈడి తుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అవగాహన

ఆత్మకూరు : ఫిబ్రవరి 05,(సూర్య న్యూస్): మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో మహిళా గ్రామసమైక్య భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేసు వర్కర్ హరిత పారామెడికల్ సరితలు పాల్గొని మహిళా సంఘం గ్రూప్ సభ్యులకు సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి కౌన్సిలింగ్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. బాధిత మహిళలకు వైద్య సహాయం, న్యాయ సహాయం, పోలీస్ సహాయం తాత్కాలిక వసతి, సఖి నీ ఆశ్రయించినట్లయితే సహాయం పొందుతారు అన్నారు. మహిళలు చట్టాలపై అవగాహనను పెంచుకొని తమ సమస్యలను ఆమె ధైర్యంగా ఎదుర్కొనే సత్తాను చాటాలన్నారు. గృహహింస లైంగిక వేధింపులు అత్యాచారాలు వంటివి రోజురోజుకి పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు సఖి సెంటర్ 24 గంటలు పనిచేస్తుందని తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు181 టోల్ ఫ్రీ నెంబర్ గాని 08702452112 నెంబర్ గాని కాల్ చేసినట్లయితే తక్షణం రక్షణ పొందుతారని బాధిత మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివో లు హెచ్ ఎస్ సి గ్రూప్ సభ్యులు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు;

## ముల్కనూర్ డైరీలో అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన అధికారులు



భీమదేవరపల్లి ఫిబ్రవరి 5 ( సూర్య మేజర్ న్యూస్ ): ముల్కనూర్ డైరీ లో అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన అధికారులు. సోమవారం ములుకనూరు డెయిరీ ని ఐ ఎస్ ఓ(అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు ) పరిశీలించడం కొరకు టియువి సంస్థ ప్రతినిధి రాంబాబు సందర్శించినారు. వీరి సమక్షంలో డేరి లో పాల సేకరణ, ప్రాసెస్, నాణ్యత మరియు అమ్మకాలు అన్ని అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలు ప్రకారం పరిశీలించడం జరిగింది. మూలుక నూరు డైరీ పాటిస్తున్న నాణ్యత ప్రమాణలకు వారు సంతృప్తి చెంది వారు ఐ ఎస్ ఓ సరిటిఫికెట్ ఇంకో సంవత్సరం వరకు రెనీవల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ,జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగి ప్రభాకర్ దీంట్లో 8 తులాల బంగారం చోరీ

### ఎస్ఐ గంగ్రాతి సతీష్



నర్సింహులపేట ఫిబ్రవరి 5 సూర్య మేజర్ న్యూస్. రిటైర్డ్ ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి ఇంట్లో ఎనిమితురాల బంగారం చోరీ ఎస్ఐ సతీష్. మండల కేంద్రం లో వేముల ప్రభాకర్ రెడ్డి రిటైర్డ్ ఉద్యోగి తను గత 15 రోజుల క్రితం తన కొడుకు ఇంటికి భార్య తో సహా విజయవాడ వెళ్లి సోమవారం ఇంటికి వచ్చి చూసుకోగా ఇంటి తాళం పగలు కొట్టబడి ఇంట్లో వున్న గోద్రెజ్ లాకర్ నీ ఎత్తుకెళ్ళినారు. గోద్రెజ్ లాకర్ లో 08 తులాలు బంగారం ఉన్నట్లు ఆయన తెలిపినారు. వేముల ప్రభాకర్ రెడ్డి గారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాంక్లూస్ టీం ద్వారా అదారాలు సేకరిస్తున్నాం ఎస్ఐ అన్నారు. మండల ప్రజలు మేడారం జాతర కి వెళ్లుతున్నవారు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకుండా ఇంటి పక్కల వారికి తెలియజేపి వెళ్లాలని ఆయన అన్నారు. అలాగే ఇంట్లో వున్నా గొర్రెలు మేకలు విషయం లో జాగ్రత్తపడగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## సెంట్రల్ లైటింగ్ కుభూమి పూజ చేసిన ఎంపిటిసి

నెల్లికుదురుఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని సెంట్రల్ లైటింగ్ఏర్పాటుచేయడంలో ప్రతి ఒక్కరుబాధ్యతగా వ్యవహ రించాలనిఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలో నిరాజుల కొత్త పెల్లి గ్రామంలోఎంపీటీసీ వల్దుగోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోసెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవాన్ని కార్యకర్తలతో కలిసినిర్వహించారు.సెంట్రల్ లైటింగ్ తో గ్రామానికి కొత్త శోభ చేకురుతుందని,దొంగల నుండి రక్షించుకోవచ్చని, పనిమీదపొరు గురువెళ్లి తిరిగిరావడం ఆలస్యంఅయి నప్పటికీ జాగ్రత్తగాఇంటికి చేరుతామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు డేగలవెంకన్న,తూళ్ళ నరేందర్,కొండ వెంకట నరసయ్య,కొండ నారాయణ ,తిరుపత చారి,తోట శ్రీనివాస్,తూల్ల ప్రణయ్, రామ్మూర్తి, వెంకన్న,బోల్లంపల్లి వెంకన్న,పూస అంజయ్య,డేగల మల్లయ్య,తోటి జగన్,దే రెడ్డి వెంకన్న,కొండేటి కృష్ణ,పెరుమాండ్ల రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# శివ శివా..
# రామప్పలో ఇవేం పనులు..!?



**రామప్ప దేవాలయంలో విద్యార్థులకు మాంసాహార భోజనం**

**యునెస్కో గుర్తింపు వచ్చినా పట్టించుకోని అధికారులు**

**అపవిత్రమవుతున్న ఆలయాలు**

**రామప్ప ప్రతిష్టను దిగజార్చు పనిచేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న భక్తులు**

ములుగు సూర్య ప్రతినిధి/ వెంకటాపూర్ ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) : హిందువులకు పవిత్రమైన శివాలయాలను కొందరు అపవిత్రం చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో మద్యం, మాంసం సేవించడం నిషేధమైనా అవేమీ తమకు వర్తించవన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇక ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు మొద్దు నిద్రలో ఉండడంతో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయంలో సోమవారం క్రిస్టియన్ స్కూల్ లో విద్యార్థులు చేస్తున్న విద్యార్థులకు గుడి ప్రాంగణంలో మాంసం వండి బహిరంగముగా వడ్డించి పెట్టారు. ఆలయ ప్రాంగణంలో భోజనం చేస్తున్న విద్యార్థుల్లో ఒకరు ఇక్కడ భోజనం చేయనంటూ చెప్తుంటే ఆ విద్యార్థిని ఉపాధ్యాయురాలు కొడుతున్నారని చూసిన భక్తుడు ఎందుకు కొడుతున్నారో తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లారు. ప్లేట్లల్లో మాంసం ఉండడం చూసి వీడియో తీయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

ఇటీవలే ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు సాధించిన రామప్ప దేవాలయంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న పట్టించుకునే వారు లేకపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రామప్పలో అధికారుల మధ్య సమన్వయ లోపం

రామప్ప దేవాలయంలో పనిచేసే అధికారుల మధ్య సమన్వయ లోపం ,ఒకరిపై ఒకరికి విద్వేషం ఉన్నట్లు గతంలో జరిగిన చాలా సంఘటనలు స్పష్టం చేశాయి. పురావస్తు శాఖ దేవాదాయ ధర్మాదాయ శాఖ గార్డెన్ ప్రాంతంలో పనిచేసే ఫోర్ మెన్, ఇతర అధికారులకు ఎప్పుడూ సహకరించరు. వారిలో వారికి సైతం మేము అంటే మేమే గొప్ప అన్న రీతిలో పనిచేస్తూ భక్తులకు ఇబ్బంది కలిగించడం తప్ప పర్యాటకులకు సేవ చేయాలనే దృక్పథంతో పనిచేసే వారు లేరనే అభిప్రాయాలు భక్తులనుంచి వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఒక శాఖ ఏదైనా అభివృద్ధి పని చేయాలంటే మరో శాఖ పర్మిషన్ తీసుకోవాలనే రీతిలో ఉండటంతో ఎన్నోసార్లు గొడవపడ్డారు. అభివృద్ధి పనులకు ఒకరంటే ఒకరు అడ్డంగా ఉంటున్నారని ఆరోపించుకోవడమే వారి పనిగా ఉండేది. ఇక యునెస్కో గుర్తింపు వచ్చిన తర్వాత కూడా అధికారులు, సిబ్బంది మారకపోవడంతో ఆలయ



ప్రాంగణాల్లో తరచుగా అసాంఘిక కార్యకలాపాలకు, అపవిత్ర పనులకు నిలయంగా మారాల్సి వస్తోంది.

## యునెస్కో గుర్తింపు రావడం ఇష్టం లేని వాళ్ళ పనేనా

రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడం ఇష్టం లేని కొందరు అధికారులు ఉన్నారని, వారే ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నారని ఈ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన తర్వాత చాలామంది భక్తులు అభిప్రాయపడుతున్నారు. పురావస్తు శాఖ దేవాదాయ ధర్మాదాయ శాఖ కు చెందినవారు ఆలయంలో కి వచ్చే పర్యాటకులను కనీసం ఫోటోలు తీసుకోవడానికి కూడా అనుమతించరని అలాంటిది మాంసాహారం వండుతున్నా ఎందుకు పట్టించుకోలేదో తెలియాల్సి ఉంది. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పర్యాటకులు, భక్తులను రామప్ప రామలింగేశ్వర స్వామి దర్శనానికి అనుమతిస్తారు. గతంలో ఇక్కడ పోలీస్ సిబ్బందిని రెండు శక్తులలో రాత్రిపూట సైతం ఆలయానికి రక్షణగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కాపలాగా ఉంచేవారు. యునెస్కో గుర్తింపు వచ్చిన తర్వాత కూడా ఆలయ పరిసరాల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు ఉండడం పట్ల భక్తుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. తప్పించుకునే మా పరిధి కాదని తప్పించుకునే అధికారులే తప్ప పని చేయాలనే ఆలోచన లేని అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని బదిలీ/ సస్పెండ్ చేయడం చేస్తే తప్ప ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పరకాల ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు




పరకాల, ఫిబ్రవరి 05, సూర్య న్యూస్: పరకాల ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేశారు. సోమ వారం డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ అధ్యక్షతన కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేయగా అధ్యక్షు లుగా మచ్చ సుమన్, ప్రధాన కార్యదర్శిగా ఒంటేరు చరణ్లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో2008 సంవత్స రం నుండి నేటి వరకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో స్థిర పడినందుకు సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఉపాధ్యక్షులుగా బొజ్జ హెమంత్, కోశాధి కారిగా ప్రియంక ఎన్నికైనట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. అరుణ, డాక్టర్ ఎల్ ఇందిర, డాక్టర్ వి. రాజ య్య, డాక్టర్ జి . ఓదేలు, అశోక్ కుమార్, రవికుమార్, అనిల్కుమార్, రాజశ్రీ, కుమా రస్వామి, సుభాషిణి, దుప్పటి సంజయ్ , స్వప్న పాల్గొన్నారు.



# కరపత్ర ఆవిష్కరణ

కురవి,ఫిబ్రవరి 5,మేజర్ న్యూస్ (సూర్య): సేవాలాల్ మహారాజ్ వారి 285వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సేవాలాల్ సేన డోర్నకల్ ఇన్చార్జి భూక్య నరేష్ నాయక్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేశారు.సోమవారం కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సేవాలాల్ సేన డోర్నకల్ నియోజ కవర్గ ఇన్చార్జి భూక్య నరేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక సెలవుదినంగా ప్రకటించి, నియోజకవర్గానికి 20 లక్షల చొప్పున కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జయంతి వేడుకలలో ప్రతి ఒక్క బంజారా బిడ్డ పాల్గొనాలని, అలాగే హర్ ఘర్ లగాడో భోగ్ అంటే ప్రతి బంజారా బిడ్డ ఇంటి ముందు బోగ్ కార్యక్రమాన్ని జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య మల్సూర్ నాయక్ భూక్య కొటేష్ నాయక్ బాదావత్ శీను నాయక్ గుగులోతు పవన్ నాయక్ కుమార్ నాయక్ రాజన్ నాయక్ గుగులోతు లక్ష్మానాయక్ ,గుగులోతు బావుసింగ్ నాయక్ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉచిత విద్యుత్ సరాఫరా ను సద్వినియోగం చేసుకోవాలి

**ఏడి అనిల్ కుమార్, ఏఈ సుధాకర్ విద్యుత్ శాఖ దేవరుప్పుల**




దేవరుప్పుల ఫిబ్రవరి 05 (మేజర్ న్యూస్ సూర్య): ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ సరఫరా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ దేవరుప్పుల ఏడి అనిల్ కుమార్, ఏఈ సుధాకర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులను గుర్తించి వారికి నెలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని గత ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కూడా ఆయా కుటుంబాలకు ఉచిత విద్యుత్ యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు ఖర్చు చేసే వారికి ఉచిత విద్యుత్తు ఇవ్వన్నట్లు ప్రకటించింది. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది.. అయితే ఈ పథకం అమల్లోకి వచ్చే వరకు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 101 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయాలని నిర్ణయించింది. ఇంట్లో బిగించిన మీటర్ ఎవరి పేరుపై ఉందో వారి పేరు పైనే కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని పేరు తప్పు ఉండడంతో చాలా మంది వెనుకంజ వేస్తున్నారని వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసి ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ సరాఫరాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.